పత్రికాప్రకటన కాకినాడ, 21.3.2018

ప్రభుత్వ పథకాలు లక్ష్యిత ప్రజలకు సమగ్రంగా చేరి, అందరి హర్షం పొందేలా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాధికార మిత్రలను కోరారు.

బుధవారం మద్యాహ్నం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని జిల్లాల సాధికార మిత్రలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సంక్షేమ, ఆదర్శ ఆంధ్రప్రదేశ్ సాధనలో చైతన్యవంతమైన భూమిక వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి గర్భం నుండి మరణ శయ్య వరకూ మనిషి జీవన ప్రస్థానంలో ప్రతి దశలోను ఏదో ఒక లబ్ది కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పలు ఆరోగ్య, సంక్షేమ, ఉపాధి, ఆదాయ, బద్రతా పథకాలను అమలు చేస్తోందని, ఈ పథకాలు అర్హ లైన వారందరికీ చేరేలా సాధికార మిత్రలు అంకిత భావంతో కృషి చేసి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. మతా, శిశు సంరక్షణ కార్యక్రమాల ద్వారా ఐయంఆర్, యంయంఆర్ స్థాయిని కనిష్ట స్థాయికి నియంత్రించాలని, ఆరోగ్య విద్యపై ప్రజలలో అవగాహన పెంపొందించి, పోషకాహార లోపాలు, సీజనల్ వ్యాధులను అరికట్టాలని కోరారు. తమకు అప్పగించిన 35 కుటుంబాలలో ప్రతి ఒక్కరూ తప్పని సరిగా చదువు నేర్చేలా చూడాలని, ముఖ్యంగా బాలికా విద్య పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రాష్ట్రం బహిరంగ మల విసర్జన రహితంగా ప్రకటించేందుకు ఇంకా 10 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందని, ఏప్రియల్ 15వ తేదీలోగా కుటుంబాలు నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చైతన్యపరచాలన్నారు. అన్ని గ్రామాల్లో న్యూట్రీ గార్డెన్ల పెంపకం ద్వారా కురగాయలు, ఆకుకూరలు పండించి చిన్నారులు, గర్భవతులు, బాలింతలలో పోషకాహార లోపాలు, రక్తహీనతల నివారణకు అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేయాలని సూచించారు. వివిధ కులాలు, వర్గాల ప్రజల కొసం అమలు చేస్తున్న ఆదాయ, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హ లైన వారికే చేరేలా సాధికార మిత్రలు, జన్మభూమి కమిటీలు, గ్రామపంచాయితీలు పర్యవేక్షించాలన్నారు. సమాజంలో ఆనంద, ఆరోగ్యం వెల్లి విరిసేందుకు మంచి కుటుంబ వ్యవస్థ అవసరమన్నారు. రాష్ట్రంలోని సుమారు 5 లక్షల మంది సాధికార మిత్రలు, జన్మభూమి కమిటీ సభ్యులు 2022 నాటికి రాష్ట్రంలో తొలి మూడు ఆదర్శరాష్ట్రాలలో ఒకటిగాను, 2019 నాటికి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగాను నిలపాలని ముఖ్యమంత్రి కోరారు.

ఈ సమావేశంలో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జాయింట్ కలెక్టర్-2 జె.రాధాకృష్ణమూర్తి, డిఆర్‌డిఏ పిడి ఎస్.మల్లిబాబు, మెప్మా పిడి రత్నబాబు, డ్వామా పిడి బి.రాజకుమారి, డియంహెచ్ఓ చెంచయ్య, సాధికార మిత్రలు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)